## ఎంపీ రఘునందన్‌రావు అసైన్డ్ భూములు కబ్జా

### డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చందు మహారాజ్



**విశ్వంభర, సిద్దిపేట :** మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అసైన్డ్ భూములను బీసీల నుంచి అక్రమంగా లాక్కొన్ని పట్టా భూములుగా మార్చుకున్నాడని డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చందు మహారాజ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డెర, ఎస్సీలకు చెందిన సర్వే నెంబర్ 294లోని 84ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమంగా అక్రమించుకున్నారని పేర్కొన్నారు. ఈ ఇష్యూపై ఎంపీ స్పందించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో పూర్తి వివరాలు బయటకు తీసి పేదలకు పంచేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం



**విశ్వంభర, సిద్దిపేట :** సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప ఆలయానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు గ్రానెట్‌ను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయమందించాలని గ్రామానికి చెందిన కుర్మసంఘం, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శుక్రవారం హరీశ్‌రావుని కలసి కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దేవాలయానికి అవసరమైన లక్షరూపాయల గ్రానెట్‌ను అందిస్తానని హామీనిచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాలతో పార్టీ నాయకులు నిర్వాహకులకు గ్రానెట్ అందించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## డా. తౌటిరెడ్డి నర్సింగారెడ్డికి ఘన సన్మానం




**విశ్వంభర, హనుమకొండ :** న్యూజెర్సీ తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ తౌటిరెడ్డి నర్సింగారెడ్డి హన్మకొండ జయ హాస్పిటల్ యండి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులను అమెరికా న్యూజెర్సీలో పింగల్ భగవాన్ రెడ్డి ఆద్యక్షతన ఘనంగా సన్మానించారు. మన తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ నర్సింగారెడ్డిని అమెరికాలో స్తిరపడ్డ ప్రవాస భారతీయ వ్యాపారవేత్తలు,తెలంగాణ తెలుగు వారు అందరు కలసి సన్మానించి గౌరవించడం ఎంతో గౌరవాన్ని సంతోషాన్ని ఇచ్చిందని,వరంగల్ ముద్దు బిడ్డ చిన్న వయస్సులోనే అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ అద్యక్షలుగా,ప్రైవేట్ నర్సింగ్ హోమ్సు అద్యక్షునిగా జాతీయ మెడికల్ సంఘం ఉపాధ్యక్షుడు గా పనిచేయడం మనకు గర్వకారణమని పింగలి భగువాన్‌రెడ్డి, తోట రవీందర్, దత్తారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, గోపి, క్రిష్ణ, లక్ష్మారెడ్డి, డాక్టర్ శ్రీపాల్ బాబా, ధ్రువ, డాక్టర్ శ్రీధర్ మొదలగు వారు నర్సింగారెడ్డి వైద్య ఆరోగ్య సమాజసేవలను కొనియాడి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ టి నర్సింగారెడ్డి మాట్లాడుతూ.. అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయులు అందరు కలసి నన్ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని, సప్తసముద్రాలు దాటి వచ్చి వ్యాపార రీత్యా అమెరికాలో రోజువారి బిజీగా ఉండి వర్కింగ్ రోజు అయిన పెద్ద ఎత్తున హాజరై మన తెలంగాణ బిడ్డపై మీరు చూపించిన ఆదరాభిమానం, నాకు మీరు చేసిన ఘన సన్మానం ముఖ్యంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,భగువాన్ రెడ్డి స్నేహితులను నా జీవితంలో మరచి పోలేనిదని, తెలంగాణ అభివృద్ధిలో కూడా తమ వంతు సహాయసహకారాలు ఉండాలని కోరారు.

## బ్రాహ్మణ యువతకు ఇంటర్, డిగ్రీ లో ఉచిత అడ్మిషన్లు

**విశ్వంభర, బషీర్ బాగ్:** బ్రాహ్మణ బాల, బాలికలకు ఉచిత విద్య, ఉచిత హాస్టల్ లో అడ్మిషన్ లు ఈ నెల 19 నుంచి మొదలు అవుతాయని, గ్లోబల్ బ్రాహ్మిణ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి ప్రసాద్ శర్మ తెలిపారు. బర్కత్ పురా లో తులసీవనం బ్రాహ్మణ బాలికల వసతి గృహము, కాచిగూడలో వసిష్ఠ బ్రాహ్మణ బాలుర వసతి గృహము లలో ఉచితంగా సీట్ ఇవ్వడంతో పాటు ఉద్యోగం గ్యారంటీ డిగ్రీ కోర్సులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద, మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతున్నది అని తెలిపారు. గత ఏడాది చేరిన విద్యార్థుల్లో అత్యధికంగా శ్రీప్రియ, కౌస్తుభ, వేదాంతి పాండే లు అత్యధిక మార్కులు సాధించారని , ఇక్కడ చేరిన బ్రాహ్మణ విద్యార్థులకు చదువుతో పాటు సంప్రాదాయాలు , పద్ధతులు కూడా నేర్పుతున్నామని తెలిపారు.మిగతా వివరాలకు వాట్సాప్ నెంబర్ 9701609689 లో సంప్రదించాలని కోరారు.

# 20న సమ్మెను విజయవంతం చేయాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



**విశ్వంభర శంషాబాద్ :** కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు మే 15, 2025 నాడు న్యూఢల్లీలో జరిగిన సమావేశంలో మే 20న జరుగుతున్న సమ్మెను కొనసాగిస్తూ జూలై 9 వరకు విశ్రుత ప్రచారం ఆందోళనలు, నిరసనలు, సమ్మెల విజయవంతానికి సిద్ధం కావాలని, జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. గతంలో కేంద్ర కార్మిక సంఘాల నిర్ణయం ప్రకారం యధావిధిగా మే 20న అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర, ప్రజా, రైతు సంఘాల కార్యకర్తలు, నాయకులు, అన్ని రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాలవారు మే 20న జరుగు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మిక లోకాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ పహిల్గామ్‌లో ఉగ్రవాదులు, భారత సైనికుల డ్రెస్‌లు వేసుకొని మతం పేరిట మారణహోమం చేసేందుకు 26 మంది అమాయక పర్యాటకులను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపి పైశాచిక ఆనందాన్ని పొందడం, భార్యల ముందే భర్తలను చంపిన ఉగ్రమూకలను తుదముట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు కోట్లాది కార్మికుల కొరకు 29 చట్టాలను రద్దుచేసి 4 కోడులు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు, ఇప్పటికే 27 సార్లు దేశవ్యాపితంగ సమ్మెలు చేసి 28వ సారి సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్న కార్మిక వర్గంపై, ఉగ్రవాదుల దాడులు, ఆకస్మిక చర్యల వలన దేశవ్యాపితంగా జరుగు సమ్మెను మే 20 నుండి జూలై 9 వరకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మే 20 నుండి మరింత సమర్థవంతంగా 4 లేబర్ కోడుల రద్దుకై దేశవ్యాపితంగా నిరంతర కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. దేశవ్యాపితంగా కార్మికులు, యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలు మే 20 నుండి మరింత పట్టుదలతో కొనసాగిస్తూ కార్మికులలో, రైతులు, ప్రజలలో చైతన్యం తెచ్చి కార్మికులు జూలై 9న జరుగు దేశవ్యాపిత సమ్మె వరకు చైతన్యాన్ని నింపి భారీ విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లతో సంప్రదింపుల సమావేశాలు జరుపకుండ, కార్పొరేటు పెట్టుబడిదారుల మేలు కొరకు, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడుల అమలుకు యుద్ధం ఒక బూచిగ చూపెట్టి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అంతర్గతంగా అమలు చేయచూస్తున్న కేంద్రానికి తగిన బుద్ధి చెప్పేందుకు జూలై 9 నాడు జరుగుతున్న మరో దేశవ్యాపిత సమ్మె విజయవంతానికి కార్మికులు ఐక్యంగా కదిలి రావాలని, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి విధానానికి అండగా ఉంటు కార్మిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం కేంద్ర కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, ఇండియన్ లేబర్ మహాసభలను జరిపి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం చూపేవరకు నిరసనలు, సమ్మెలతో మరింత పట్టుదలతో కార్మికులు పోరాటాలలో పాల్గొని విజయవంతం చేయాలని పర్వతాలు కోరారు.

# డెంగ్యూ నియంత్రణ చర్యలు చేపట్టాలి




**విశ్వంభర, హనుమకొండ :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టర్ ఆదేశానుసారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎంజీఎం నర్సింగ్ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ కళాశాల నుంచి ఐఎంఏ హాల్ వరకు డెంగ్యూ వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించి ఎంజీఎం జంక్షన్ ప్రధాన కూడలిలో ప్ల కార్డ్ లతో మానవహారం నిర్వహించారు. తరువాత ఐఎంఏ హాల్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఐఎంఏ హాల్ నందు జరిగిన సమావేశంలో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ డెంగ్యూ దినోత్సవం నినాదం "సమాజ భాగస్వామ్యంతో సత్వర నివారణ చర్యలు చేపట్టుట - పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టుట" ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని నియంత్రించాలని కోరారు. ఈ డెంగ్యూ వ్యాధికారక ఈడీస్ దోమ పగటిపూట కుట్టడం ద్వారా వ్యాధి సోకుతుందని, ఈ వ్యాధికారక దోమ మంచినీటిలో వృద్ధి చెందుతుందని కావున పరిసరాల పరిశుభ్రత పాటించడం ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడటం ద్వారా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం ద్వారా 90% వ్యాధిని అరికట్ట వచ్చని తెలిపారు. వ్యాధి ప్రభావిత ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి రక్త పరీక్షలు చేయడం ద్వారా డెంగ్యూ వ్యాధి మరణాలను అరికట్ట వచ్చని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన ప్రజారోగ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా అర్బన్ మలేరియా సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకొని డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా జ్వరం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలకే వెళ్లి చికిత్స పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆచార్య పతి, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్విని, జిల్లా మలేరియా అధికారి రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ ఏ ఎం ఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సదానందం, రాజశేఖర్,నర్సమ్మ, మధుకర్, నర్సింగ్ కళాశాల ట్యూటర్ స్వర్ణలత, సి సి నాగరాజు, వైద్య సిబ్బంది రాధాక్రిష్ణ, రత్నాకర్, కుమారస్వామి, చక్రపాణి, మసూద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత




**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియాసిస్, మెదడువాపు, చికున గున్యా, జికా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయి. మన ఇల్లు మరియు పరిసరాలలో సాధారణంగా నిలువ ఉన్న నీటిలో అనాఫిలస్, క్యూలెక్సిన ఈడిస్, ఆర్మిజరిస్ దోమలు పెరుగుతాయని, డెంగ్యూ వ్యాధి 'ఏజిస్ ఈజిప్టయి' అనే దోమ కుట్టడం వలన వస్తుందని, డెంగ్యూ నివారణకు ఇంటి పరిసరాలలోని నీటి నిలువ లేకుండా చూసుకోవాలని దోమతెరలు కిటికీలకు జాలీల వంటి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో డాక్టర్లు మంజులా దేవి, రచన,విజయలక్ష్మి, హెడ్ నర్స్ ఏసు మని, స్టాప్ నర్స్ హెబ్సిబా, కృష్ణ లీల , జ్యోతి పర్మాసిస్ట్ ఇందిర , వియకుమార్, దేవేందర్, గుజ్జరీ శ్రీను, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేనిపై మరో రెండు కేసులు..



**విశ్వంభర, విజయవాడ:** వంశీపై తాజాగా నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు కోర్టు రిమాండ్ విధించడంతో ఇక ఆయనకు ఇప్పట్లో బెయిల్ రానట్లే అన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. అంతేకాదు..వంశీపై పోలీసులు మరో రెండు కేసులను నమోదు చేయడంతో ఆయన మెడకు ఉచ్చు బిగిసినట్లే అన్న చర్చ నడుస్తోంది. ఇంతకీ వంశీపై నమోదైన కేసులెన్నీ.. గత ప్రభుత్వంలో చేసిన కొన్ని పనులు ఆయన్ని వెంటాడుతున్నాయా?వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కేసులు వెంటాడుతున్నాయి. వంశీకి తాజాగా నూజివీడు కోర్టు రిమాండ్లో మరో రిమాండ్ విధించింది. బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో న్యాయస్థానం ఆయనకు ఈనెల 29 వరకు రిమాండ్ విధించింది. ఇదే కేసులో వంశీతో పాటు ఆయన ప్రధాన అనుచరడు ఓలుపల్లి మోహన్ రంగారావుకు కూడా 14రోజుల రిమాండ్ విధించారు.

## ఐఎంఏ పట్టణ అధ్యక్షులుగా డాక్టర్ గంగ సాగర్ నియామకం

**విశ్వంభర, మెట్‌పల్లి :** ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ మరియు ఆమోదానికి సంబంధించిన కమిటీ మెంబర్‌గా ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్‌ని, శుక్రవారం సాయంత్రం ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భానుశాలి, నియమించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భానుశాలి ని మెట్ పల్లి ఐఎంఏ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఐఎంఏ జాతీయ రాజ్యాంగ సవరణ మరియు ఆమోదానికి సంబంధించిన కమిటీ మెంబర్గా నూతనంగా నియమకైనా ఐఎంఏ మెట్ పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ దంపతులను ఘనంగా శాలువతో సన్మానం చేసి అభినందించారు . అనంతరం పలువులు మాట్లాడుతూ ఐఎంఏ స్టేట్ కమిటీ మెంబర్గా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా పలుమార్లు మెట్ పల్లి పట్టణ అధ్యక్షులుగా డాక్టర్ గంగాసాగర్ ఎన్నో పదవులు పొందారని మెట్ పల్లి పట్టణంలో పిల్లల డాక్టర్ గా పేరు సంపాదించుకొని బిజీ షెడ్యూల్లో కూడా ఐఎంఏ అసోసియేషన్ డాక్టర్ల తరపున సమస్యలు పరిష్కరిస్తుంటారని ఆయన చేసే సామాజిక సేవకు జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించిందని అందుకే జాతీయ స్థాయి ఆరుగురు సభ్యులలో, మెట్ పల్లి కి ఈ గౌరవం డాక్టర్ గంగాసాగర్ ద్వారా దక్కిందని పలువురు డాక్టర్లు హర్షం



వ్యక్తం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి రవి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ బాబు ,డాక్టర్ జాకబ్ కిరణ్ ,డాక్టర్ రాజేశ్వర్ ,డాక్టర్ సాయి కృష్ణ ,డాక్టర్ సాగర్ పటేల్ మహిళా డాక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌కు సన్మానం



**విశ్వంభర, శంషాబాద్ :** శంషాబాద్ మండలం ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ని సిపిఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు రచమళ్ళ యాదగిరి, మండల కార్యదర్శి నర్రా గిరి, ఏఐటీయూసీ ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేత్రదానంతోపాటు 200మందికి అన్నదానం



**విశ్వంభర, నార్కట్ పల్లి :** మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 260 రోజున, మంద నగేష్ ఇటీవలే మరణాంతరం వారు నేత్ర దానం చేశారు. మరియు తన జ్ఞాపకార్థం సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు శుక్రవారం అంగడి 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం కలిగింది అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం కు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



పుచ్చలపల్లి లీల సుందరయ్య ఫంక్షన్ హాల్ యందు (వధూవరులు ప్రదీప్ కుమార్ రవళి) వివాహానికి హాజరైన ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, నాయకులు డీఆర్‌కే శ్రావణి రెడ్డి, రాం గోపాల్, నవోదయ సిద్దు, రాకేష్, మున్న పాల్గొన్నారు.
- విశ్వంభర, కేపీహెచ్‌బీ

## నేడు యాదవ సంఘం ఎన్నికలు



**విశ్వంభర, సిద్దిపేట :** నేడు నిర్వహించే నియోజకవర్గ యాదవ ఫంక్షన్ హాల్ ఎన్నికల్లో సభ్యత్వం ఉన్న ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని ఎన్నికల అధికారి బాలనర్సయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్‌లో సంఘం సభ్యులతో కలిసి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ యాదవ సోదరులు తప్పకుండా ఓటేయాలని కోరారు. 5మండలాల యాదవులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినవారు ఓడినవారు అందరూ సమానమేనన్నారు. సమావేశంలో కౌన్సిలర్ ఎల్లయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ ఐలయ్య యాదవ్, ఉపాధ్యాయులు ఉండ్రాల రాజేశం యాదవ్, సంఘం సభ్యులు సభ్యులు అనీల్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, రాజుయాదవ్, కొండయ్య యాదవ్ పాల్గొన్నారు.